మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 23: హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి సోమవారం కలిశారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని నీటిపారుదల, నీటి వనరుల అంశాలను, పలుఅభివృద్ధి పనులను, సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

చింతకాని పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన వైరా ఏసీపీ

ఎస్సైకి సూచనలిస్తున్న వైరా ఏసీపీ సత్యనారాయణ

చింతకాని, సెప్టెంబర్ 23: చింతకాని పోలీస్‌స్టేషన్‌ను వైరా ఏసీపీ సత్యనారాయణ సోమవారం సందర్శించారు. ఆయన స్టేషన్‌లోని పలు రికార్డులు, కేసుల పురోగతి, ప్రెండ్లీ పోలీసింగ్, పెండింగ్ చలానాలు, మహిళల భద్రతపై తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. కక్షిదారులతో స్నేహపూర్వక వాతావరణం కలిగి ఉంటూ వారితో గౌరవప్రదంగా మెలగాలని ఎస్సై, సిబ్బందికి ఆయన సూచించారు. కార్యక్రమంలో వైరా సీఐ నునావత్ సాగర్, ఎస్సై షేక్ నాగుల్‌మీరా, పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బీటెక్ సెకండియర్ ఫలితాల్లో సాయిస్ఫూర్తి విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి, సెప్టెంబర్ 23: బీటెక్ సెకండియర్ ఫైనల్ పరీక్షా ఫలితాలు సోమవారం జేఎన్‌టీయూ యూనివర్సిటీ ప్రకటించింది. ఫలితాల్లో మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ ఊటుకూరు శేషారత్నకుమార్ తెలిపారు. త్రిపుల్ ఈలో షేక్ రహమత్‌పాషా 8.6, కనపర్తి గోపిచంద్ 8.55, మెకానికల్ ఇంజినీరింగ్‌లో మోరంపూడి హెమంత్ 8.35, రామకృష్ణ 8.2, ఈసీఈలో మానికల సాయికిరణ్ 8.9, కొర్రపాటి రమ్య 7.8, సీఎస్‌సీలో ఎన్.ఇందు 8.95, పాలెం హరికీర్తి 8.8, సీ.హెచ్.అమృతవాగ్దేవి 8.8, సీఎస్‌ఎంలో షేక్ సమీర 9.1, చిరుమామిళ్ల వర్షిణి 8.95, చెన్ను సాయిమైదిలి 8.75, పందిటీ తేజశ్రీ 9.5 సెమిస్టర్ గ్రేడ్ పాయింట్లతో మార్కులు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను హెట్రో అధినేత, రాజ్యసభ సభ్యుడు, సాయిస్ఫూర్తి చైర్మన్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విత, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, పరీక్షల విభాగాదిపతి శేఖర్‌బాబు, అన్ని బ్రాంచ్‌ల అధిపతులు అభినందించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గండికోట లక్ష్మి**, W/o : భిక్షం, వయస్సు : 46 సం॥లు, నివాసం : ఇ.నెం. 5-211, రామనర్సయ్య నగర్ గ్రామము, కొణిజర్ల మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో చేరిన ఖమ్మం జిల్లా పరిషత్, కొణిజర్ల మండల పరిషత్, రామనర్సయ్య నగర్ గ్రామ పంచాయితీలో చేరిన తుమ్మలపల్లి గ్రామ రెవిన్యూ రికార్డులు చెందిన గృహసహిత నివేశన స్థలము విస్తీర్ణము. చ॥గ॥ 207.77 ఇందుకు సరియగు చ॥మీ॥ 173.71 అందుగల ఇ.నెం. 5-211, Assesment No: 211గా గల గృహము యొక్క ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 148.24లు మరియు ఏ.సి.సి. బిల్డింగు మరియు లెట్రిన్ మరియు బాత్ రూమ్ యొక్క నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 188.52లు అట్టి గృహము యొక్క వయస్సు 10 సం॥లు, వార్షిక అద్దె రూ. 6000/-లు విద్యుత్ సర్వీసు మీటరు గ్రామ పంచాయితీ వారి నీటి పంపు యుక్తముగా **డాక్యుమెంట్ నెం.3304/2024**గల అట్టి స్థిరాస్తి గృహ సహిత నివేశన స్థలము హద్దులు : **తూర్పు:** చావిడి వెంకన్న గారి గృహము, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : గండికోట మంగయ్య గారి గృహము, **దక్షిణం** : బాణోత్ నాగ గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

దుప్పట్ల పంపిణీ

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 23: నగరంలో వరదల కారణంగా నష్టపోయిన 46వ డివిజన్ కుటుంబాలకు మాజీ కార్పొరేటర్ తోట రామారావు ఆధ్వర్యంలో కార్పొరేటర్ గోవిందమ్మ, వారి కుమారులు డాక్టర్ తోట లక్ష్మణ్, రమేశ్, కుమార్తె కందగొండ నాగమణి దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వరద బాధితులకు ప్రతి రోజు సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, బాధితులకు అన్నిరకాలుగా సహాయ సహకారాలు చేస్తున్నామని తోట రామారావు తెలిపారు. స్థానిక కార్పొరేటర్ వైష్ణవి, నాయకులు తోట రమేష్, వంగాల వెంకట్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పంతగాని రవి**, S/o : దివ్వవెంకటేశ్వర్లు, వయస్సు : 26 సం॥లు, నివాసం : ఇ.నెం. 3-77/A/1, తూతకలింగన్నపేట గ్రామం, ఏన్కూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : 1వ పార్టీ వారు : పంతగాని రవి గారి వాటా విలువ రూ. 8,10,000/-లు, – ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్, ఏన్కూరు మండల పరిషత్, తూతకలింగన్నపేట గ్రామ పంచాయితీ పరిధిలో చేరిన తూతకలింగన్నపేట గ్రామ రెవిన్యూ రికార్డులు చెందిన గృహసహిత నివేశన స్థలము విస్తీర్ణం చ॥గ॥ 272.22లు ఇందుకు సరియగు చ॥మీ॥ 227.60 అందుగల ఇ.నెం. 3-77/A/1, అసెస్మెంట్ నెం. 910గా గల గృహము యొక్క ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 504.0లు. అట్టి గృహమునకు గల విద్యుత్ సర్వీసు మీటరు విద్యుత్ వగైరా ఫిట్టింగులతో గల గృహము యొక్క వార్షిక అద్దె విలువ రూ.8000/-లు, గృహము యొక్క వయస్సు 10 సం॥లు, **డాక్యుమెంట్ నెం. 2217/2024**గల అట్టి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు:** గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : యం.పెద్ద నరసింహారావు గారి గృహము, **ఉత్తరం** : రెంటపల్లి నరసింహారావు గారి గృహము. **దక్షిణం** : పి.కౌశల్య గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పంతగాని రవి**, S/o : దివ్వవెంకటేశ్వర్లు, వయస్సు : 26 సం॥లు, నివాసం : ఇ.నెం. 3-77/A/1, తూతకలింగన్నపేట గ్రామం, ఏన్కూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వరావుపేట రిజిస్ట్రారు మరియు వైరా సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, కొణిజర్ల రెవిన్యూ మండలము, తుమ్మలపల్లి రెవిన్యూ రికార్డు దాఖలా రామనర్సయ్య నగర్ గ్రామ కంకరంలోని, రామనర్సయ్య నగర్ గ్రామ పంచాయితీలో గల RCC Roof గృహము, ఖాళీ స్థల యుక్తముగా గ్రామ పంచాయితీలోని Assessment No. 1003, ఇ.నెం. 5-342/1, తత్సంబంధిత ఖాళీ స్థల యుక్తముగా మొత్తం విస్తీర్ణం. 205-38 చ॥గ॥లు = 171-72 చ॥మీ॥, గల స్థలము అందుగల నిర్మాణ వైశాల్యము. RCC Roof Including Toilets : 606-00 Sq.Feets., కలిగి అందుగల ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ గ్రామ పంచాయితీ నీటిపంపు, శానిటరీ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం.2738/2024**గల అట్టి ఈ ఆస్తికి హద్దులు : **తూర్పు:** గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : డి.బలయ్య గారి గృహము, **ఉత్తరం** : ఎ.లింగయ్య గారి గృహము. **దక్షిణం** : గ్రామ పంచాయితీ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమిద్దాం..

బీసీ ప్రముఖుల సమావేశంలో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ నాయకులు

ఖమ్మం, సెప్టెంబర్ 23: దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని బీసీ ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా, ఉద్యోగ, రాజకీయరంగాల్లో న్యాయమైన వాటా, హక్కుల సాధనకు బీసీలు ఐక్యంగా ఉండి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ ప్యారడైజ్‌లోని జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య నివాసంలో జరిగిన సమావేశంలో శాసనమండలిలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ ఎల్ రమణ తదితర ప్రముఖులు భేటీ అయ్యారు. చట్టసభల్లో 33శాతం, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు గంగాధర్, బూడిద భిక్షమయ్య, డాక్టర్ చెరుకూరి సుధాకర్, నోముల భగత్, చిరుమళ్ల రాకేశ్, ఆంజనేయులు గౌడ్, మరికల్ పోత సుధీర్‌కుమార్, ఉపేంద్రాచారి, కిశోర్, శుభప్రద, బాలరాజ్, ఆలకుంట హరి పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజుకు సన్మానం

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను హైదరాబాద్ కొంపల్లిలోని వెల్‌నెస్ ఆస్పత్రి యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఎంపీ ఆహ్వానం మేరకు సోమవారం ఆయన నివాసానికి విచ్చేసిన ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్స్ తాళ్ల సుమన్, వివేకానందరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జీఎస్ రెడ్డి, మెడికల్ డైరెక్టర్ జేఎన్ వెంకట్ శాలువాలతో సత్కరించారు. ఎంపీ వద్దిరాజు అన్నయ్య వద్దిరాజు కిషన్, మిత్రుడు మరికల్ పోత సుధీర్‌కుమార్‌ను సైతం సన్మానించారు.

ఖమ్మంలో తాగునీటికి ఇబ్బంది రావొద్దు: మంత్రి తుమ్మల

ఖమ్మం, సెప్టెంబర్ 23 : ఖమ్మం నగరంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్యను ఆదేశించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నీటి ఎద్దడి సమస్య పరిష్కారంతోపాటు పలు సమస్యలపై మంత్రి అధికారులకు సూచనలు చేశారు. మున్నేరు వరదలతో మరమ్మతుకు గురైన మోటర్ల వల్ల నగరంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించి నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

'నైపుణ్యాలతోనే ఉద్యోగావకాశాలు'

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 23 : విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే ఉద్యోగ అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయని డీఈఈవో రవిబాబు అన్నారు. సోమవారం నగరంలోని సక్సెస్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఆధ్వర్యంలో జాబ్ ట్రైనింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పరిశ్రమల మేనేజర్ అజయ్‌కుమార్, శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ మధుమోహన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడిపై అక్రమ కేసు

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 23 : మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాషబోయిన వీరన్న మరో నలుగురు పార్టీ కార్యకర్తలపై పోలీసులు నాన్‌బెయిల్‌బుల్ కేసు నమోదు చేసి సోమవారం ఖమ్మం కోర్టులో రిమాండ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 19వ తేదీన మండలంలోని జల్లేపల్లి గ్రామంలో గణేశ్ నిమజ్జనం సందర్భంగా జరిగిన ఘర్షణలో తన ఇంటిపై గొడ్డళ్లు, కర్రలతో దాడి చేసి తమ కుటుంబసభ్యులను గాయపర్చారని వీరబోయిన సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీరన్న, బాషబోయిన తనయ్‌ప్రకాష్, అల్లి సురేష్, సంకరబోయిన ఎల్లయ్య, పులుగుజ్జు నర్సింహపై కేసు నమోదు చేశారు. వీరన్న, సురేష్‌ను సోమవారం ఖమ్మం కోర్టులో రిమాండ్ చేశారు.

కక్ష సాధింపుతోనే అక్రమ కేసు

కాంగ్రెస్ నాయకులు కక్ష సాధింపుతో వీరన్నపై అక్రమ కేసు బనాయించినట్లు బీఆర్ఎస్ మండల కమిటీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నది. పోలీసు జీపులో బలవంతంగా ఎక్కించుకెళ్లారని బీఆర్ఎస్ మండల నాయకులు ఆర్మి రవి, చామకూరి రాజు, తాత రవీందర్, బోడ మంచానాయక్ తెలిపారు. మంత్రి పొంగులేటి, కాంగ్రెస్ నాయకుల వత్తిడితోనే పోలీసులు బీఆర్ఎస్ నాయకులపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ శ్రేణులపై కేసులు పెట్టడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.

పనుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

- యుద్ధప్రాతిపదికన రేయింబవళ్లు పనులు కొనసాగాలి
- పని ప్రదేశంలో లైటింగ్ లేకపోవడంతో అధికారులపై ఆగ్రహం
- పాలేరు కాల్వ పనులను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- హైదరాబాద్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రెస్‌మీట్ ఎఫెక్ట్

పాలేరు కాల్వ వద్ద పనులను సోమవారం రాత్రి పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి, సెప్టెంబర్ 23: పాలేరు కాల్వ మరమ్మతు పనుల విషయంలో నిర్లక్ష్యం, అలక్ష్యం పనికిరాదని, యుద్ధప్రాతిపదిన రేయింబవళ్లు పనిచేసి సాధ్యమైనంత త్వరగా రైతుల సాగు భూములకు నీరందించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత టి.హరీశ్‌రావు సోమవారం హైదరాబాద్‌లో ఖమ్మం జిల్లా పాలేరు కాల్వకు సంబంధించి మరమ్మతులు చేపట్టకపోవడం, ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై విలేకరుల సమావేశం నిర్వహించి ఆగ్రహం వ్యక్తం చేసిన సాయంత్రమే మంత్రి పొంగులేటి స్పందించి, మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించడం గమనార్హం. సోమవారం రాత్రి పాలేరు కాల్వకు పడిన గండి ప్రాంతాలను పరిశీలించిన మంత్రి పొంగులేటి అధికారులతో మాట్లాడారు. జిల్లాలో రైతుల సాగు భూములకు నీరందక నష్టం కలిగే ప్రమాదం ఉంది.. ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి విడుదలలో ఆలస్యం కావొద్దు.. మీరు ఎంత కష్ట పడతారో తెలియదు.. కానీ.. నీరు మాత్రం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. మళ్లీ అర్ధరాత్రి ఇక్కడికి వస్తానని అధికారులకు తెలిపారు. అయితే కాల్వల వద్ద పని ప్రదేశంలో విద్యుత్ లైట్లు లేకపోవడంతో ఇరిగేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మంత్రి వెంట కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఆర్డీవో గణేశ్, తుళ్లూరి బ్రహ్మయ్య, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, బొర్రా రాజశేఖర్, ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ విద్యాసాగర్, ఎస్ఈ నర్సింగరావు, ఈఈ అనన్య, డీఈ మధు, గుత్తేదారు ముత్తయ్య, ఏసీపీ తిరుపతిరెడ్డి, సీఐ సంజీవ్ తదితరులు ఉన్నారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించండి

ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 23 : పలు సమస్యలపై బాధితులు సమర్పించిన అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, డీఆర్‌వో రాజేశ్వరి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జలవనరులలో ఉన్న చేపలు కొట్టుకుపోయాయని, తీవ్ర నష్టం జరిగిందని, తమను ఆదుకోవాలని మత్స్యకారులు కోరారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు ఎస్సీ కాలనీకి చెందిన తుడుం మరియమ్మ, సత్తుపల్లి మండలంలో సింగరేణి నిర్వాసితులు తమ సమస్యలపై వినతులు సమర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరండాలోనే వినతుల స్వీకరణ

కలెక్టరేట్‌కు వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వరండాలోనే వినతులు స్వీకరించారు. గ్రీవెన్స్‌డేలో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూసుమంచి పర్యటనకు వస్తున్న విషయం తెలుసుకుని ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. అక్కడ కార్యక్రమం ముగించుకుని వచ్చిన కలెక్టర్ వాహనం దిగి వరండాలోనే ప్రజల దగ్గరకు వచ్చి వినతులు స్వీకరించారు. అయితే నాగ్‌పూర్–అమరావతి వెళ్తున్న జాతీయ రహదారిలో ఇంటి స్థలాలు కోల్పోతున్న తమకు పరిహారం చెల్లించాలని వినతిపత్రం అందించారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

29న కూసుమంచిలో ప్రజావేదిక

కూసుమంచి, సెప్టెంబర్ 23: మండలంలోని 41 గ్రామ పంచాయతీల్లో గత సంవత్సరం జరిగిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం పనుల సోషల్ ఆడిట్ పూర్తయిందని ఈ నెల 29వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఏంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఏపీవో అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నోట్‌బుక్స్ అందజేత

పెనుబల్లి, సెప్టెంబర్ 23: సత్తుపల్లికి చెందిన అనువంశిక ఆ యుర్వేద వైద్యురాలు, సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ కొనకళ్ల సుధారాణి సోమవారం మండలంలోని లింగగూడెం, వావిళ్లపాడు, యడ్లబంజర, శ్రీనివాసపురం గ్రామాల పరిధిలోగల మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, కంపాక్స్‌బాక్స్‌లు సోమవారం అందజేశారు. ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భార్యపై ప్రేమతో... గుర్తుగా విగ్రహం ఏర్పాటు చేసిన భర్త

పూలమాలలు వేసి ఘనంగా నివాళులు

భార్య పద్మశ్రీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న భర్త అశోక్

పెనుబల్లి, సెప్టెంబర్ 23 : ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య అనారోగ్యంతో మృతిచెందినా.. ఆమెపై ప్రేమతో విగ్రహాన్ని ఏర్పాటు చేయించాడు. తన చేయి, భార్య చేయి, కూతురు చేయితో కలిపి హ్యాండ్ కాస్టింగ్ తయారు చేయించి తమది వీడదీయలేని బంధం అంటున్నాడు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం ఎడ్లబంజర గ్రామానికి చెందిన అశోక్ కన్న, పద్మశ్రీ ప్రేమించుకొని 2006లో పెద్దలకు ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. వీరి దాంపత్య జీవితంలో కూతురు జన్మించింది. ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకున్న అశోక్ కుటుంబం సత్తుపల్లిలో స్థిరపడింది. ఈ క్రమంలో కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురైన భార్య పద్మశ్రీ చికిత్స పొందుతూ గత నెల 28న మృతిచెందిన విషయం తెలిసిందే.

అయితే వివాహం జరిగిన 16 ఏళ్లకే భార్యను కోల్పోయిన భర్త నెల మాసికం సందర్భంగా భార్య విగ్రహాన్ని ఎడ్లబంజర గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేయించారు. బంధువుల సమక్షంలో సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించి భార్య పద్మశ్రీపై ప్రేమను చాటుకున్నాడు.

కళాశాల భవనంపై నుంచి పడి విద్యార్థి మృతి

అర్ధరాత్రి జరగడంతో పలు అనుమానాలు

కాలేజీ ఎదుట తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ధర్నా

ఘటన స్థలాన్ని పరిశీలించిన డీఐఈవో, ఏసీపీ

లోకేష్ (ఫైల్)

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 23: ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి కళాశాల భవనం రెండో అంతస్తుపై నుంచి పడి మృతిచెందాడు. వివరాల్లోకెళ్తే.. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరి గ్రామానికి చెందిన మట్టిపల్లి లోకేష్(16) ఖమ్మంలోని ఓ కళాశాల హాస్టల్‌లోనే ఉంటూ బైపీసీ ఫస్టియర్ చదువుతున్నాడు. ఆదివారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో(తెల్లవారితే సోమవారం) హాస్టల్‌లో తన గది కిటికీ నుంచి కిందపడినట్లు తోటి విద్యార్థులు చెబుతున్నారు. వెంటనే విద్యార్థుల సహాయంతో కళాశాల సిబ్బంది నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తలకు, ఇతర భాగాల్లో తీవ్రగాయాలు కావడంతో చికిత్స పొందుతూ లోకేష్ మృతి చెందాడు. దీనిపై అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా..

విద్యార్థి మృతికి కళాశాల యాజమాన్యమే కారణమని నిరసిస్తూ వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు ధర్నాలో పాల్గొని యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి కారణంగా తమ బిడ్డకు ఇలాంటి గతి పట్టిందని గుండెలవిసేలా రోదించారు. కళాశాలలోని అడ్మిన్ కార్యాలయంపై దాడి చేశారు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన అధికారులు..

ఎస్ఆర్ కళాశాలోని విద్యార్థి హాస్టల్ గదిని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె రవిబాబు, ఏసీపీ రమణమూర్తి పరిశీలించారు. భవనంపై నుంచి ఎలా పడ్డాడో అన్న వివరాలను కళాశాల సిబ్బంది, తోటి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కళాశాల సీసీ కెమెరా ఫుటేజ్‌ని పరిశీలించారు. ఏసీపీ రమణమూర్తి, సీఐ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ధర్నా విరమింపచేసి, ఆందోళనకారులను పంపించి వేశారు. అర్ధరాత్రి సమయంలో స్పృహ తప్పి పడిపోయాడా..? మత్తు పదార్థాలు ఏమైనా తీసుకున్నడా అనే పలు కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

కూసుమంచి శివాలయాన్ని పరిశీలించిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ స్థపతి

కూసుమంచి, సెప్టెంబర్ 23: కూసుమంచిలోని కాకతీయ నాటి పురాతన శివాలయాన్ని దేవాదాయశాఖ అసిస్టెంట్